తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం | పేజీలు : 08
9 డిసెంబర్ 2024



# అట్టహాసంగా ప్రజాపాలన ముగింపు ఉత్సవాలు



హైదరాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ముగింపు ఉత్సవాలను మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలతో ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవాలకు నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా అలంకరించి, ప్రజల సందడికి సన్నాహాలు చేశారు. ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేశాయి.

ఆదివారం రోజున వైమానిక విన్యాసాలు మరియు ప్రఖ్యాత గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మ్యూజిక్ ఈవెంట్ ప్రధాన ఆకర్షణలుగా ఉంటాయి. సంగీత ప్రదర్శనతో పాటు ప్రజల మనసును రంజింపజేసే ప్రత్యేక శోభాయాత్రలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. అధికారుల ప్రకారం, ప్రతి కార్యక్రమం ప్రజల కోసం వినోదభరితంగా ఉండేలా ఏర్పాట్లు చేపట్టారు.

**సచివాలయంలో మీడియా సమావేశం**

రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఉత్సవాల వివరాలను వెల్లడించనున్నారు. ఆయన మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ**

ముగింపు రోజు అయిన డిసెంబరు 9న సచివాలయం ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. అలాగే, సంగీత దర్శకుడు థమన్ మ్యూజికల్ నైట్ తో పాటు డ్రోన్ ప్రదర్శన, టపాసుల వేడుకలు ఉత్సవాలకు మరింత మేజిక్ జత చేయనున్నాయి.

**ప్రాంతాల అందాలకు విద్యుత్ లైట్లు**

మూడురోజులపాటు రాష్ట్రంలోని ప్రముఖ ప్రాంతాలు, ప్రభుత్వ భవనాలు విద్యుత్ లైట్లతో ముస్తాబవుతాయి. ప్రజలు, సందర్శకులు ఈ వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై ఆనందంగా గడిపేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాల ఉత్సాహం నెలకొని, ప్రజలు ఈ అవకాశాన్ని ఆస్వాదించేందుకు ఎదురు చూస్తున్నారు.







# పదేళ్లలో రాష్ట్రానికేం చేశారు

## మోదీ గ్యారంటీలపై చర్చకు సిద్ధమా

- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది బిజెపి నాయకుల తీరు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆచారి తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి



**తలకొండపల్లి డిసెంబర్ 8 (జనంసాక్షి) :**
కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గత పదేళ్లుగా ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చనందుకు బిజెపి పార్టీ ర్యాలీ చేశారా అని రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి విమర్శించారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,ఏఎంసి డైరెక్టర్ అజీమ్,లు మాట్లాడుతూ..ఏం మొహం పెట్టు కొని బిజెపి నాయకులు ర్యాలీలు చేస్తున్నారని ప్రశ్నించారు.ఎదుటి వారిపై వేలెత్తి చూపేముందు ముందు తమవీపు చూసుకోవాలన్నారు.2014 నుంచి నేటి వరకు కేంద్ర బిజెపి సర్కార్ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలిపారు.మోదీ గ్యారెంటీలకి పంగనామం పెట్టినందుకా,నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రజలందరికీ పంచుతానని చెవులలో పువ్వు పెట్టినందుకా,ఆ నల్లధనం తెస్తే ఒక్కొక్కరికి 15 లక్షలు వేయొచ్చని ఆశరేపినందుకా,బడ్జెట్ లో తెలంగాణ కి గుండుసున్నా ఇచ్చినందుకా,గత పదేళ్ళలో ఒక్క కేంద్రీయ విద్యాలయానైన తెలంగాణ కి ఇవ్వనందుకా,పియం కిసాన్ పేరుతో 2019 వరకే సగం ఇచ్చి తర్వాతి రైతులకి ఎగవేత పెట్టినందుకా, దేనికోసం ర్యాలీ చేస్తున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మిగితా 2లో

# మహాద్భుతమైన గొప్ప గ్రంథం భగవద్గీత

- జస్టిస్ బి చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంత
- సుప్రీం కోర్టు అడ్వకేట్ డాక్టర్ జగన్

2



# మహోద్భుతమైన గొప్ప గ్రంథం భగవద్గీత

**మహేశ్వరం, డిసెంబర్ 8 (జనంసాక్షి) :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా విక్టోరియా మెమోరియల్ స్కూల్ సరూర్నగర్ నందు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ బి చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి విచ్చేసి మాట్లాడుతూ.. జగత్తుకే దిక్సూచి వంటిది గీతాసారం జగతికి మేలుకొలుపు వంటిదన్నారు. విద్యార్థులు మేధాశక్తిని జ్ఞాపకశక్తిని వాక్చాతుర్యాన్ని పెంపొందించుకోగలుగుతారన్నారు. కార్యక్రమ నిర్వాహకులకు సుబాభినందనలు తెలియజేశారు. విశిష్ట అతిథిగా డాక్టర్ జగన్, సుప్రీం కోర్ట్ అడ్వకేట్ మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే చదవితే జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ జి హరినాథ్, టిటిడి హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేందర్, ఇన్నపంజీ కేశవులు నీలం సురేష్ పాల్గొన్నారు. మొదటి గ్రూపు ఆరు, ఏడు తరగతుల విభాగములలో ఎస్ అక్షహంత్రి ఏడవ తరగతి జీడి గోయంక స్కూల్ మొదటి బహుమతి, బి గీతిక ఏడవ తరగతి గౌతమ్ స్కూల్ ద్వితీయ బహుమతి, జి సాన్విక ఆరవ తరగతి జీడి గోయంక స్కూల్ తృతీయ బహుమతి. ద్వితీయ గ్రూపు 8 9 తరగతుల విభాగంలో సంధ్య ఎనిమిదవ తరగతి ఎం బి హెచ్ ఆర్ స్కూల్ ప్రథమ బహుమతి, చిరంజీవి నిరోషా 9వ తరగతి ఎం వి హెచ్ ఆర్ స్కూల్ ద్వితీయ బహుమతి, ఏ అక్షరం ఎనిమిదవ తరగతి ఎం బి హెచ్ ఆర్ స్కూల్ తృతీయ బహుమతి. సంపూర్ణ భగవద్గీత 18 సంవత్సరాల లోపు గ్రూపు నందు శ్రీ సాయి వర్షిత 12 సంవత్సరములు అలకాపురి ప్రథమ బహుమతి, సాయి సుమన శ్రీ 13 సంవత్సరములు అల్కాపురి రంగారెడ్డి జిల్లా ద్వితీయ బహుమతి, ఎస్ సాయి రిషిత అది సంవత్సరములు మన్సూరాబాద్ తృతీయ బహుమతి పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ బి చంద్రకుమార్ విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి, విశిష్ట అతిథి డాక్టర్ జగన్ సుప్రీంకోర్టు అడ్వకేట్, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్, విక్టోరియా మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ వై.వి శివప్రసాద్, మాధురి, డాక్టర్ సిల్మా నాయక్, ఎన్.సి.సి ప్రిన్సిపాల్ కళావతి, ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ జర్నలిస్ట్ బండ సంగారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా పాల్గొనడం జరిగింది.

# నూతన జంటను ఆశీర్వదించిన పలువురు ప్రజా ప్రతినిధులు

**తలకొండపల్లి డిసెంబర్ 08(జనంసాక్షి):**
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల మంజుల వెంకటేష్ తనయుడు ఉప్పల అనిల్–భావనల వివాహ విందు మహోత్సవం తలకొండపల్లి ఎక్స్ రోడ్డులో నిర్వహించిన వేడుకలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్,పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు బంధువులు స్నేహితులు నాయకులు ప్రజలు సమక్షంలో వైభవంగా నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు,గ్రామాలలో నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు భారీ ఎత్తున హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ విందుకు వచ్చేసిన అతిథులకు తెలుగు వంటకాలతో రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ వివాహ విందు కార్యక్రమంలో తలకొండపల్లి



మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాసు యాదవ్,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్,వెల్దండ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి,ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్యా నాయక్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### బిజెపి నాయకుడు జంగం జైపాల్

**మర్పల్లి డిసెంబర్ 8 (జనంసాక్షి) :** గ్రామాలలో అధికార పార్టీ నాయకులు ఏకపక్షంగా ఇంద్ర మహిళ కమిటీలు వేయడం సరికాదని మండల బిజెపి నాయకులు జంగం జైపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో సభలు సమావేశాలు ఏర్పాటు చేయకుండా గుట్టుచప్పుడు కాకుండా ఇంద్రమ్మ ఇండ్ల కమిటీలు వేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేర్చుకునే కుట్ర జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో నిరుపేదలకు లబ్ధి చేరే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. అధికారులు గ్రామాలలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే విధంగా చూడాలని అధికారులను కోరుతున్నామన్నారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలారం గౌడ్, బిజెవైయం మాజీ మండల అధ్యక్షుడు శ్రీమంత్ కుమార్, మలేష్, నాగన్న, యాదవ్, సురేష్, సంగమేష్, రమేష్, కృష్ణ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస డిజిటల్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** వీర్ అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ద్వారా వ్యాస డిజిటల్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం జరుపబడ్డది. ముఖ్య అతిథిగా ఠాకూర్ అమర్ సింగ్ బిజెపి కార్వాన్ కాన్స్టెన్సీ ఎమ్మెల్యే కాన్స్టెన్టెన్ బిజెపి ప్రసాద్, వ్యాస డిజిటల్ కేంద్ర నిర్వాకులు బిజేవైఎం నేషనల్ ట్రెజరర్ అస్సాం స్టేట్ ఇంచార్జ్ వారి సహకారంతో ఈ సభ ముఖ్య ఉద్దేశ్యము పాఠశాల నుండి ఉన్నత కళ వరకు వారికి భవిత తరాల కొరకు ఉపయోగం పడే కోర్సులను ఉన్నత అందించడానికి మన సంస్థ వీర అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ఉన్నారా వైభోగ ఉద్దేశంతో తీసుకో రావడానికి నాంది పలకడం జరిగినది. దీనికి మూల కారణము ఈ సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి పాఠశాలలో చదువుకొని ఈ సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత పదవులు భవిష్యత్తు అందుకొని ఉన్నారు. వీర అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ఉన్నారా వైభవ్వానికి ముందుకు తీసుకొని వెళ్లడానికి వ్యాస డిజిటల్ కేంద్ర వారు తోడ్పడుతున్నారు. పియం సాయి ప్రసాద్, బీజేవైఎం నేషనల్ ట్రెజరర్ అస్సాం స్టేట్ ఇంచార్జ్ వారి ఆధ్వర్యంలో వ్యాస డిజిటల్ కేంద్ర ట్రస్టు నిర్వహింపబడుతుంది. మన సంస్థ ద్వారా ఐదో తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న పిల్లలందరికీ వ్యాస డిజిటల్ కేంద్రం ద్వారా కంప్యూటర్ అందించడానికి ముందుకు వచ్చారు. మనం కూడా వారికి సహకారం తీసుకొని భవిష్యత్తులో వివిధ కోర్సుల్లో కంప్యూటర్ నాలెజ్ ఇవ్వగలరని సంకల్పంతో మన ముందుకు వచ్చారు .

# పదేళ్లలో రాష్ట్రానికేం చేశారు

భాగంగా రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేసిందని,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తుందని,500 కే సిలిండర్ ఇస్తుందని,ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని,వరి రైతులకు 500 బోనస్ ఇస్తుందని,రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ వారికి 48 గంటల్లోనే డబ్బులు వేస్తుందని,మహిళలకి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తుందని తెలిపారు. రాష్ట్రం పీకల్లోతు అప్పుల్లో ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలుపరిచే దిశగా పనిచేసుకుంటూ పోతుందని తెలిపారు. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకి అందిస్తుందని రేవంత్ రెడ్డి,నాయకత్వంపై ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని తెలిపారు. నేడు బిజెపి ర్యాలీలో బిజెపి నాయకులు ఆచారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఏ పని పాట లేకుండా ఆడవారు ఎర్ర బస్సులో ఎక్కి పట్నం తిరుగుతున్నారని మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడడం తగదు అన్నారు. తక్షణమే మహిళ లోకానికి ఆచారి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్,తలకొండపల్లి టౌన్ అధ్యక్షులు రమేష్,సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్, ఆంజనేయులు, శ్రీను, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

# అనుమానస్పద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**శామీర్ పేట( జనం సాక్షి ) :**



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారము ఉదయం శామీర్ పేట మండలం పొన్నాల గ్రామ పరిధిలోని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ కంపెనీ వ్యవసాయ పొలంలో వ్యక్తి మృతి చెంది పడి ఉన్నాడు. వెంటనే శామీర్ పేట పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు ఉంటుందన్నారు. మృతుడి వంటిపై మెరూన్ కలర్ షర్టు, నీలం కలర్ షార్ట్ ధరించి ఉన్నాడు. మృతుడిని గుర్తిస్తే శామీర్ పేట పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కాగా ఆ వ్యవసాయ పొలంలో చుట్టూ ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా కంచకు కరెంటు వేస్తున్నారు. ఇలా కరెంటు ఏర్పాటు చేసే ముందు గ్రామపంచాయతీలో, చుట్టూ ప్రక్కల వ్యక్తులకు సమాచారం ఇచ్చి కరెంట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఎలాంటి సమాచారం లేకుండా విద్యుత్ షాక్ ఏర్పాటు చేసినందుకు కంపెనీ పైన, ఏర్పాటు చేసిన వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చెంగిచర్లలో ఐ స్కూల్‌ను ప్రారంభించిన మేయర్ అజయ్ యాదవ్


**బోడుప్పల్–జనంసాక్షి :**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల డివిజన్లో "ఐ " స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమంలో మేయర్ తోపాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, భూక్యా సుమన్, కోఆప్షన్ మెంబెర్ రంగా బ్రమ్మన్న గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ యాదవ్, బోడుప్పల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే డాటా ఎంట్రీ 100% పూర్తి

**బొంరాస్ పేట,డిసెంబర్ 8 (జనం సాక్షి):**
బొంరాస్ పేట, దుద్యాల మండలాల పరిధిలోని 50 గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటీంటి సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియ 100% పూర్తయినట్లు ఎంపీడీవో వెంకన్ గౌడ్ తెలిపారు. బొంరాస్ పేట మండలంలో 11,129 ఇండ్లు, దుద్యాల మండలంలో 4,585 ఇండ్లు ఆన్లైన్ డాటా ఎంట్రీ పూర్తయిందన్నారు.



బొంరాస్ పేట మండలంలో గ్రామాల వారిగా డాటా ఎంట్రీ వివరాలు బాపల్లితండా 280, బాపన్ చెరువుతండా 169,బొంరాస్ పేట 1,048, బొట్లవనితండా 238,బురాన్పూర్ 461,బుర్రితండా 345, చౌదర్పల్లి 533,దుప్చర్ల 264,ఎనిమిదితండా 277,ఏర్పుమళ్ళ 547, గట్టేగానితండా 190,జానకంపల్లి 134,కాకర్లగండితండా 113,కట్టుకలువతండా 107,కొత్తూరు 539,కుబ్యానాయక్ తాండ 191,లింగంపల్లి 289,లోతుకుంటతండా 152,మదనపల్లి 208, మదనపల్లితండా 226,మహంతి పూర్ 436,మేడిచెట్టుతండా 171,మెట్లకుంట 506,మూడుమామిళ్లతండా 192, నాగిరెడ్డిపల్లి 225,నాందాపూర్ 416, రేగడిమైలారం 716,సాలిండాపూర్ 254, సీత్యానాయక్ తండ 136,సూర్యనాయక్ తండ 138,టేకులగడ్డతండా 199,తుంకిమేట్ల 565,వడిచర్ల 283, వైఎనిమిదితండా 140,ఎన్కేపల్లి 441 ఇండ్లు నమోదయ్యాయి.
దుద్యాల మండలంలో గ్రామాల వారీగా వివరాలు అల్లిఖాన్ పల్లి 408, హంసన్పల్లి 183,చెట్టుపల్లితాండ 174,చిల్ముల్ మైలారం 404, దుద్యాల 1298,ఎక్కచెరువుతాండ 203,ఈర్లపల్లి 245, గౌరారం 341,లగచర్ల 532,నాజాన్పల్లి 198, రోటిబండతాండ 108, సాగారంతాండ 158,సంత్రకుంటతండా 150, సత్తర్ కుంట తండా 183 ఇండ్లు నమోదయ్యాయి.

## డిసెంబర్ 10న ఎస్సీ వర్గీకరణపై జిల్లా కలెక్టరేట్లో విచారణ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి):** ఎస్సీ వర్గీకరణపై డిసెంబర్ 10న ఏకసభ్య కమిషన్ రంగారెడ్డి జిల్లాకు విచ్చేయుచున్నారు అని కలెక్టర్ నారా యణరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మేడ్చల్, వికారాబాద్, మేడ్చల్ మల్కా జ్ గిరి పరిధిలో విచారణకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో హాజరుకావాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో రావాలన్నారు. ఏకసభ్య కమిషన్ సభ్యుడు డాక్టర్ జస్టిస్ షయమేన్ అక్బర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### ప్రభుత్వం వెంటనే పెండింగ్ డిఏలు

## విడుదల చేసి పిఆర్సిని ప్రకటించాలి

- తపస్ రాష్ట్ర నాయకులు కాయల శ్రీనివాసరెడ్డి



**ఇబ్రహీం పట్నం ,(జనంసాక్షి):**తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం డి పిఎస్ కర్మన్ ఘట్ పాఠశాలలో నిర్వహించిన తపస్ రంగారెడ్డి జిల్లా కార్య నిర్వాకవర్గ సమావేశంలో పాల్గొన్న తపస్ రాష్ట్ర మీడియా కన్వీనర్ కాయల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ డిఏలు విడుదల చేసి పిఆర్సిని ప్రకటించాలని, డిసెంబర్ 17న తపస్ ఆధ్వర్యంలో జరిగే ధర్మాగ్రహ దీక్షలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశి రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ ముందంజలో ఉంటుందని, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనం మంజూరు చేయాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల బలమే సంఘానికి కొండంత అండని మండల స్థాయిలో తపస్‌ను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. తపస్ రంగారెడ్డి జిల్లా మహిళా కన్వీనర్ వనం సమరం మాట్లాడుతూ తపస్ జాతీయ భావాలను భారతీయతను పెంపొందించే విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ముందంజలో ఉంటుందని అన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**దోమ, డిసెంబర్ 8(జనంసాక్షి) :**మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బంటు నర్సింహులు స్వామి తన నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజను గురుస్వామి మల్లికార్జున్ స్వామితో అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామియే శరణం అయ్యప్ప..శరణంశరణం అయ్యప్ప. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో బొంపల్లి గ్రామం మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఆయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తీ గీతాలను ఆలపించారు. తదనంతరం స్వామికి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**కోటపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి):**పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రుక్మాపూర్ గ్రామంలో జరిగిన ఓ సమావేశంలో కోట్ పల్లి మండలంలోని నాలుగు గ్రామాల లబ్ధిదారులు సువర్ణ, సాయిబాబా గౌడ్, ఏ పద్మమ్మ, ఏ బిచ్చమ్మ, బి రమ్యలకు 87 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు బందయ్యలతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్వాగతం పలికిన

- కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్.శశి



**ఎల్బీనగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి):** ఎల్బీ స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోనియాగాంధీ ఛాలెంజ్ ట్రోఫీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అంజన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, తెలంగాణ ఒలంపిక్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, కోశాధికారి ఎం రవి కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గోపాల్ ముదిరాజ్,ఎమ్మ భాష పల్లెల శ్రీనివాస్ రెడ్డి కోచులు చంద్రమోహన్ గౌడ్ లింగం గౌడ్ ఈ రాజు మొదలగు వారు ఎల్బీ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని స్వాగతం పలుకుతున్న కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్ శశి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలకు అవగాహన సదస్సు



**యాచారం, డిసెంబర్ 8 (జనంసాక్షి):** యాచారం మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్, పార్టి మండల అధ్యక్షులు మస్కు నర్సిహ్మా పాల్గొని మాట్లాడుతూ రేపటి నుంచి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం గ్రామ పంచాయితీ అధికారులు వెళ్లే సమయంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు కలిసి దగ్గరుండి చూసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేల చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఎస్సి సేల్ మండల అధ్యక్షులు చిన్నోళ్ళ మల్లేశ్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి ,ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలు వరి నారు మడి కాపాడితేనే పైరు చేతికి వచ్చేది



**బొంరాస్ పేట, డిసెంబర్ 8 (జనంసాక్షి):** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వర్షాకాలము ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండుకుండలా మారాయి. యాసంగి సీజన్ మొదలు కావడంతో రైతులు పొలాల్లో వరి నారు మడులను సిద్ధం చేస్తున్నారు. అన్నదాతలు పడుతున్న పాట్లు అన్నీ ఇన్ని కావు. వరి నారు మడి మొలక దశ నుండి పక్షులు అడవి పందుల బెడద నుండి రక్షించేందుకు వినూత్న ఆలోచనలతో వరి నారుమడి చుట్టూ నాలుగు వరసల్లో చీరలను చింపి తీగ మాదిరి కట్టి నారుమడులను కాపాడుకుంటున్నామన్నారు. అయినా పలుచోట్ల అడవి పందుల బెడదతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు.

### ఘనంగా కొనసాగుతున్న శ్రీ

## బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 8(జనంసాక్షి):** దక్షిణ తిరుపతిగా పేరుగాంచిన దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, స్వామి, శ్రీకాంత్, యాగ్నికుడు విజయ సారథి తదితరులు సమర్థంగా నిర్వహణ చేపట్టారు. అలాగే, ఆలయ అర్చకులు రఘు, వంశీ , శ్రీనివాస్ , రమణ , రాజు వంటి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు శివరామకృష్ణ, వెంకటరామిరెడ్డి, సురేందర్ రెడ్డి, రామచందర్ రావు, వంశీ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

### దుర్గనగర్‌లో ఉచిత

## మెగా హెల్త్ క్యాంపు



**నాచారం(జనంసాక్షి):** బద్రి విశాల్ పన్నాలాల్ పిత్తి ట్రస్ట్ , అగర్వాల్ సేవాదళ్ సహకారంతో యాదవుల సేవా సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. హెల్త్ క్యాంప్‌లో ఎల్‌సిఎస్ దండు ఐ ఇన్స్టిట్యూట్, కిమ్స్ హాస్పిటల్, సన్ షైన్ హాస్పిటల్, శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయత సమితిలు ఉచిత మందులతో సాధారణ ఆరోగ్య పరీక్షలు, దంత పరీక్షలు, ఫిజియోథెరపీ చెకప్‌లు, కార్డియాలజీ, ఈ ఎన్‌టి, ఈసీజి/ టుడి ఈకొ, బోన్ డెన్సిటీ, ల్యాబ్ పరీక్షలు, కంటి పరీక్షలు లాంటి అన్ని పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్ యాదవ్, శరత్ యాదవ్, మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అరుణ్ యాదవ్, స్థానిక నాయకులు పొన్నాల మహేందర్, పైళ్ల ప్రవీణ్ కుమార్, చినింగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వీఆర్పీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్ చార్జిగా చల్లా నూతన్ విజయ్ కృష్ణారావు



**చంపాపేట్,(జనంసాక్షి):**వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా చల్లా నూతన్ కృష్ణరావును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంజి సంతోష్ కుమాన్, తమ్మిశెట్టి శివకృష్ణలు నియామక పత్రాన్ని అందజేశారు. ఆదివారం బేగంపేట్ వైట్ హౌస్ బిల్డింగ్లో వీఆర్పీఎస్ భవిష్యత్ కార్యచరణపైన నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసినట్టు వీఆర్పీఎస్ నూతన రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి చల్లా నూతన్ విజయ్ కృష్ణారావు తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల ఉపేంద్ర, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్ ను కలిసిన మండల పార్టీ యూత్ అధ్యక్షుడు కోటిగారి జగదీశ్వర్



**మర్పల్లి,(జనంసాక్షి):** మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నిక అయిన కోటిగారి జగదీశ్వర్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరా బాదులోని ఆయన నివాసానికి వెళ్లి ఆయన కు పుష్పగుచ్ఛమిచ్చి కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జగదీ శ్వర్‌కు అభినందనలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

### మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో

# ముందుండాలని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్



**కీసర, డిసెంబర్ 08(జనం సాక్షి):** వార వారం ఆదివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని కీసర మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 150వ వారం జ్ఞానమల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 150వ జ్ఞానమాన కార్యక్రమానికి రావడం సంతోషకరమని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని తెలిపారు. ఆయన రాసిన రాజ్యాంగం వలనే నేడు రాజకీయ రంగంలో కొనసాగుతున్నామని అలాగే అంబేద్కర్ ని ప్రపంచంలోనే మహోన్నతమైన వ్యక్తిగా పేర్కొంటున్నారని తెలిపారు. అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ప్రకారం దేశంలో సంస్కరణలు జరుగుతున్నాయని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని కోరారు. అంబెద్కర్ ప్రపంచంలోనే గొప్ప శక్తిమంతుడు అని కొనియాడారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని అంబేద్కర్ ఆకాంక్షించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, బత్తుల వేణు గోపాల్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్, చీర్యల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, ఉద్ధమర్రి మాజీ సర్పంచ్ బాల్ నర్సింహ,జలాల్పురం మాజీ సర్పంచ్ కురాకుల ఎల్లయ్య ,మూఢుచింతల పల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శశిధర్ ,ఎంసి పల్లి యువజన ఉపాధ్యక్షుడు భాను చందర్,నాయకులు యూసుఫ్, చీర్యాల మాజీ వార్డు సభ్యులు హన్మంత్ రెడ్డి, మంకీ రాజు, వనందాస్ లక్మి నారాయణ గౌడ్, కీసర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీర వినోద్ కురుమ, శ్యాం కుమార్, కార్యదర్శులు మొరుగు నవీన్, కట్ట శంకరయ్య, కంచెమిది సంతోష్ , మేడ్చ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు, టిఆర్ఎస్ కీసర మండల పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ గోరంటి ప్రవీణ్, రామారం రమేష్, దాగులపురం ఆంజనేయులు రిపోర్టర్ తుడుం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలను దేవతా స్వరూపాలుగా గౌరవించాలి

- **అస్పృశ్యత, అసమానతలకు సనాతన ధర్మంలో చోటు లేదు.**
- **తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామిజీ.**




తాండూరు డిసెంబర్ 8(జనంసాక్షి)సమాజంలో స్త్రీలను దేవతా స్వరూపాలుగా గౌరవించాలని తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామిజీ పేర్కొన్నారు.ఆదివారము పట్టణం సాయిపూర్ లోని తులసి గార్డెన్ లో శ్రీ మాణికేశ్ మహాసంస్థానము పీఠాధిపతి, తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామిజీచే గోపూజ, యజ్ఞంతో పాటు ఆద్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలు, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు మొదలగునవి కుల, జాతి బేధాలు అనేవి సనాతనధర్మంలో లేవని స్పష్టంచేశారు. స్త్రీ, పురుష బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ వేద విజ్ఞానం పొందారు.వాల్మీకిమహర్షి, గౌతమ మహర్షి, వేదవ్యాసుడు, ధర్మవ్యాధుడు, జడ భరతుడు, కౌశికుడు మొదలైనవారు. స్త్రీ మూర్తుల్లో గార్గి, లోపాముద్ర, అరుంధతి, మైత్రేయి,మాతంగి మొదలైన ఎందరో మాతృమూర్తులు వేదవిజ్ఞానంలో నిష్ణాతులు.

ఎలాంటి వివక్షతలకు తావులేకుండా ప్రతి ఒక్కరి యోగక్షేమాలను ఉద్బోదించారు. స్త్రీలను దేవతా స్వరూపాలుగా గౌరవించాలని మన సనాతన ఋషులందరూ స్పష్టంగా పేర్కొన్నారు. ఆధునిక కాలంలో మహాత్మా బసవేశ్వరులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కూడా అసమానతలు తొలగించడానికి ఎంతగానో కృషి చేశారు. ఋషులు ఉద్బోదించిన కుల, జాతి బేధాలు లేని సమానత్వాన్ని ప్రతిబింబించేలా శంకరస్వామిజీ 108 మంది దళిత సామాజిక వర్గానికి చెందిన ముత్తైదువులకు స్వయంగా పాదపూజ చేసి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించారు.అస్పృశ్యత, .అసమానతలకు సనాతనధర్మంలో చోటు లేదని నిరూపించ దలుచుకున్నారు.మహనీయులు, సాధువులు, సత్పురుషుల దివ్య సమక్షంలో జగన్మాత స్వరూపాలైన సువాసినులకు జరిగే ఈ పాదపూజ కార్యక్రమంలో ప్రతి ఒక్కరం పాల్గొని అసమానతలను రూపుమాపుదామని పిలుపునిచ్చారు.ఆ జగన్మాత అంబాభవానీ మాత కృపాకటాక్షాలు పొందుదామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ ,రొంపల్లి సంతోష్ కుమార్, శుభాన్ రెడ్డి,బస్వరాజ్ ,గోపాలకృష్ణ, మల్ రెడ్డి, నారాయణ, రవీందర్, గణేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమేమళనం



**మొయినాబాద్,08(జనం సాక్షి):** నేటి సమాజంలో కలిసిమెలిసి ఉండడం ఎంత అవసరమో ఆ నాటి పూర్వ విద్యార్థులు నేడు కలుసుకోవడం అభినందనీయమని అప్పటి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు. మండల పరిదిలోని కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 ఎస్ఎస్సీ గ్రూప్ విద్యార్థులు 32 సంవత్సరాల తరువాత ఏకమైఓ వ్యవసాయ క్షేత్రంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన పూర్వ ఉపాధ్యాయులను పూలు, శాలువాలతో సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందాన్ని పంచుకున్నారు. 32 సంవత్సరాల తరువాత ఒక్కసారిగా కలుసుకోవడం ఒకరినొకరు నెమరువేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మొయినాబాద్ మండల పీఏసీఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్రెడ్డి అన్నారు. విద్యార్థులు ఒకటిగా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అప్పటి పదవ తరగతి విద్యార్థుల్లో 32 మందికి గాను ఐదుమంది స్వర్గస్తులైయ్యారని తెలిపారు. మిగతా 26 మంది పాల్గొనడం జరిగిందని అన్నారు. పాల్గొన్న వారంతా వివిధ ఉద్యోగాలు, వృత్తిరిత్య పనులు, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో బిజీగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందడం అందరికి ఆదర్శనీయమన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అందరం కృషి చేద్దామని పేర్కొన్నారు. ఆనాటి విద్యార్థులే నేడు తల్లిదండ్రులు, వ్యాపారవేత్తలుగా కొనసాగుతుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్రెడ్డి, మాణిక్రెడ్డి, బల్వంత్రెడ్డి, దయాకర్గౌడ్, జంగమ్రారావు, ఉమాదేవి, శ్రీలత, కవిత, మాధవి, చంద్రశేఖర్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, సురేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం ఉండాలి

**రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి**

**మహేశ్వరం, డిసెంబర్ 8 (జనం సాక్షి)**

అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం ఉండాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి అన్నారు. బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి నరేంద్ర మోడీ చిత్రపటం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా వారు నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కమిషనర్ కి అందజేశారు. ఈ సందర్భంగా రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నరేంద్ర మోడీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క అభివృద్ధి పనుల్లో కేంద్రం నిధులు ఉంటాయని గుర్తు చేశారు గత ప్రభుత్వం దేశ ప్రధానికి గౌరవం ఇవ్వకపోతే ప్రజలు రాష్ట్రంలో ఏ తీర్పును ఇచ్చారో అదే గతి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లోకం, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి లాలా సందీప్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గోపాల్, సైదులు, దేశపాక జగన్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

**రాజేంద్రనగర్, డిసెంబర్ 8 (జనం సాక్షి) :** ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లను మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ పరిశీలించారు. ఆదివారము పురపాలక సంఘం పరిధిలోని చిత్రపురి ఎల్ఐజి కుతుబ్షా కాలనీలలో ఆయన పర్యటించి వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కౌన్సిలర్



**రాజేంద్రనగర్,(జనం సాక్షి) :** ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్తో నిరు పేదలకు అభయ హస్తంగా మారిందని నార్సింగి మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. వార్డు పరిధిలో గుడిసె రేణుక కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 12 వేల చెక్కును ఆయన అందజేశారు.

## దశలవారీగా అన్ని డివిజన్లో రోడ్లు వేస్తాం : మేయర్ అజయ్ యాదవ్



**బోడుప్పల్-జనంసాక్షి :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్లో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర గౌడ్ తో కలిసి మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో మిగిలి ఉన్న రోడ్లను దశలవారీగా వేస్తామని తెలిపారు కార్పొరేషన్ అభివృద్ధి అధ్యయంగా పనిచేస్తున్నామని దీనికి కార్పొరేటర్ల సహకారంతోపాటు ప్రజల సహకారం కూడా చాలా ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమం లో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, యువజన విభాగ నాయకులు అసర్ల బీరప్ప ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



**కీసర , డిసెంబర్ 08(జనం సాక్షి):** ఆదివారం రోజున ఘట్కేసర్ మండల కేంద్రంలోనీ నారాయణ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో అశోక్ కుమార్, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రాంగోని శ్రీనివాస్ గౌడ్ ,షేక్ గౌస్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.